సాక్షి

# భూసార పరిరక్షణకు కృషి చేయాలి

**గరిడేపల్లి :** సహజ వ్యవసాయంతో భూసార పరిరక్షణకు కృషిచేయాలని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరావు అన్నారు. గరిడేపల్లి మండలం కేవీకేలో శుక్రవారం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్) – హైదరాబాద్ ఆర్థిక సహాయంతో నేల ఆరోగ్య పరిరక్షణ, ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సహజ, సేంద్రియ వ్యవసాయం ద్వారా భూసారం అభివృద్ధి చెందుతుందని, ఈ జీవన ఉత్పత్తులు తక్కువ ఖర్చుతో రసాయనిక ఎరువులు మందులకు సమానంగా పనిచేస్తాయని అన్నారు. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, ప్రొగ్రాం కోఆర్డినేటర్ బి.లవకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు ఎరువులు, క్రిమిసంహారకరక మందులు అధిక మోతాదులో వాడటం వలన ఖర్చు పెరిగి ఆదాయం తగ్గుతుందని అన్నారు. రైతులు సేంద్రియ, పకృతి వ్యవసాయం చేయడం వలన ఖర్చుతగ్గి నేల ఆరోగ్యం



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరావు

పెరుగుతుందన్నారు. . మేనేజ్ ఫ్యాకల్టీ డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ప్రతి పంట వేసే ముందు మట్టిన మూనాను పరిరక్షించిన తరువాత వేసే పంటకు అవసరమైనంత మోతాదులోనే ఎరువులు వాడుకోవాలని అన్నారు. కేవీకే కంపాసాగర్ మృతిక శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మట్టి పరీక్ష చేసే విధానాన్ని రైతులకు తెలియజేశారు.కేవీకే శాస్త్రవేత్త కిరణ్ మాట్లాడుతూ సహజ వ్యవసాయంలో పాటించాల్సిన పద్ధతులు, సేంద్రియ ఎకరువుల వాడకం లాభాల గురించి వివరించారు. కార్యక్రమంలో బేయర్ టెరిటరీ మేనేజర్ లక్ష్మీనారాయణ, శాస్త్రవేత్తలు ఆదర్శ్, నరేష్ తదితరులున్నారు.

Date: 20/05/2023, Edition: Suryapet(Suryapet Main), Page: 8
Source : https://epaper.sakshi.com/

నమస్తే తెలంగాణ



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకట్‌రావు

# సహజ వ్యవసాయంతో భూసార పరిరక్షణ

## • మేనేజ్ అసిస్టెంట్ డైరెక్టర్ బి.వెంకట్‌రావు

గరిడేపల్లి, మే 19 : సహజ వ్యవసాయంతోనే భూసార పరిరక్షణ సాధ్యమని మేనేజ్ అసిస్టెంట్ డైరెక్టర్ బి.వెంకట్‌రావు అన్నారు. మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో నేల ఆరోగ్య పరిరక్షణ, ప్రకృతి వ్యవసాయంపై రైతులు, యువతకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్) ఆర్థిక సహకారంతో ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయంతో భూసార వృద్ధి జరుగుతుందన్నారు. జీవ ఉత్పత్తులు తక్కువ ఖర్చుతో రసాయనిక ఎరువులు, మందులకు సమానంగా పని చేస్తాయన్నారు. కేవీకే ఇన్‌చార్జి పీసీ లవకుమార్ మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువుల వాడకంతో దిగుబడులు పెరగడంతో పాటు నాణ్యమైనవి పొందవచ్చునన్నారు. మార్కెట్‌లో వాటికి మంచి ధర పలుకుతుందన్నారు. అనంతరం మృత్తికా శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, ఎ.కిరణ్ నేల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టాల్సిన పద్ధతులు వివరించారు. కార్యక్రమంలో మేనేజ్ సిబ్బంది నరేశ్, కేవీకే శాస్త్రవేత్తలు సీహెచ్.నరేశ్, డి.ఆదర్శ్, వివిధ గ్రామాలకు చెందిన 120మంది రైతులు పాల్గొన్నారు.

# సహజ వ్యవసాయంతో భూసార పరిరక్షణకు కృషి చేయాలి



క్రైం కౌంటర్ గరిడేపల్లి మండల న్యూస్:19 మే 2023 : కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ మేనేజ్మెంట్ (మేనేజ్)-హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో నేల ఆరోగ్య పరిరక్షణ మరియు ప్రకృతి వ్యవసాయం పై ఒక రోజు అవగాహణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేనేజ్ అసిస్టెంట్ డైరెక్టర్ డా"బి.వెంకటరావు పాల్గొని సహజ,సేంద్రీయ వ్యవసాయం ద్వారా భూసారం అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు. ఈ జీవ ఉత్పత్తులు తక్కువ ఖర్చుతో రసాయనిక ఎరువులు మందులకు సమానంగా పనిచేస్తాయని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కేవీకే సీనియర్ సైంటిస్ట్ అండ్ కేవికే హేడ్ బి లవకుమార్ (ఐ/సి) మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు ఎరువులు మరియు క్రిమి సంహారిక మందులు అధిక మోతాదులో వాడటం వలన ఖర్చు పెరిగి ఆదాయం తగ్గిపోతున్నదని అన్నారు. కావున రైతులు సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఖర్చు తగ్గి, నేల ఆరోగ్యం పెంపొందుతుందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయంతో పండించే పంటకు అధిక ధర కూడా వస్తుందని తెలియజేశారు.కెవికెలో ప్రకృతి వ్యవసాయంపై చేస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేవికే మేనేజ్ ఫ్యాకల్టీ డాక్టర్" కె నరేష్ మాట్లాడుతూ రైతులు పంట వేసే ముందు ప్రతి ఒక్క పంటకు ముందు మట్టి నమూనాను పరీక్షించి తరువాత వేసే పంటకు అవసరమైనంత మోతాదులోనే ఎరువులు వాడుకోవాలని తెలిపారు. తదుపరి నిడమనూరు మండలంలోని కంప సాగర్ కేవికే మృతిక శాస్త్రవేత్త డాక్టర్ "చంద్రశేఖర్ మాట్లాడుతూ మట్టి పరీక్ష చేసే విధానాన్ని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డిపల్లి కేవీకె శాస్త్రవేత్త కిరణ్ మాట్లాడుతూ సహజ వ్యవసాయంలో పాటించ వలసిన పద్ధతులు సేంద్రీయ జీవన ఎరువుల వాడకం లాభాల గురించి వివరించారు. సమగ్ర సస్యరక్షణ పద్ధతుల వల్ల పర్యావరణానికి మేలు కలగడమే కాకుండా రైతులకు రసాయన ఎరువులు పురుగు మందులు వాడటాన్ని చాలా వరకు తగ్గించుకోవచ్చు అని కేవికే విభాగ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బేయర్ టెరిటరీ మేనేజర్ శ్రీ లక్ష్మీనారాయణ, కే.వి.కే శాస్త్రవేత్తలు ఏ కిరణ్ సిహెచ్ నరేష్ డి ఆదర్శ్ మరియు వివిధ గ్రామాలకు చెందిన 120 మంది అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

అక్షిత
People's voice
AKSHITHA NATIONAL DAILY

# సహజ వ్యవసాయం తో భూసారపరిరక్షణకు కృషి చేయాలి...



## మేనేజ్ అసిస్టెంట్ డైరెక్టర్ డా. బి. వెంకట రావు

గరిదేపల్లి అక్షిత న్యూస్.

ఈరోజు గరిదేపల్లి మండలం గడ్డిపల్లి కె వి కె లో సేంద్రియ వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

కృషి విజ్ఞాన కేంద్రం - గడ్డిపల్లి లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ మేనేజ్మెంట్ (మేనేజ్)-హైదరాబాద్, వారి ఆర్థిక సహకారంతో నేల ఆరోగ్య పరిరక్షణ మరియు ప్రకృతి వ్యవసాయం పై ఒక రోజు అవగాహణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేనేజ్ అసిస్టెంట్ డైరెక్టర్ డా. బి. వెంకట రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహజ, సేంద్రీయ వ్యవసాయం ద్వారా భూసారం అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు. ఈ జీవ ఉత్పత్తులు తక్కువ ఖర్చుతో రసాయనిక ఎరువులు మందులకు సమానంగా పనిచేస్తాయని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బి.లవకుమార్ కేవీకే సీనియర్ సైంటిస్ట్ అండ్ హేడ్ ( ఇంచార్జ్ ) మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు ఎరువులు మరియు క్రిమిసంహారిక మందులు అధిక మోతాదులో వాడటం వలన ఖర్చు పెరిగి ఆదాయం తగ్గిపోతున్నదని అన్నారు. కావున రైతులు సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఖర్చు తగ్గి, నేల ఆరోగ్యం పెంపొందుతుందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయంతో పండించే పంటకు అధిక ధర కూడా వస్తుందని తెలియజేశారు. కెవికెలో ప్రకృతి వ్యవసాయంపై చేస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. కె నరేశ్ మేనేజ్ ఫ్యాకల్టీ మాట్లాడుతూ ప్రతి పంట వేసే ముందు మట్టి నమూనాను పరీక్షించి తరువాత వేసే పంటకు అవసరమైనంత మోతాదులోనే ఎరువులు వాడుకోవాలని తెలిపారు. తదుపరి డా. కె. చంద్రశేఖర్, మృతిక శాస్త్రవేత్త కేవీకే కంప సాగర్ మాట్లాడుతూ మట్టి పరీక్ష చేసే విధానాన్ని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేవీకె శాస్త్రవేత్త కిరణ్ మాట్లాడుతూ సహజ వ్యవసాయం లో పాటించ వలసిన పద్దతులు సేంద్రీయ జీవన ఎరువుల వాడకం లాభాల గురించి వివరించారు. సమగ్ర సస్యరక్షణ పద్ధతుల వల్ల పర్యావరణానికి మేలు కలగడమే కాకుండా రైతుల కు రసాయన ఎరువులు పురుగు మందులు వాడటం ను చాలా వరకు తగ్గించుకోవచ్చు నని కీటక విభాగ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బేయర్ టెరిటరీ మేనేజర్ శ్రీ లక్ష్మీనారాయణ, కే.వి.కే- శాస్త్రవేత్తలు ఏ.కిరణ్, సిహెచ్ నరేష్, డి. ఆదర్శ్, మరియు వివిధ గ్రామాలకు చెందిన 120 మంది అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

జనంసాక్షి
శనివారం 20 మే 2023

# సహజ వ్యవసాయంతో భూసార పరిరక్షణకు కృషి చేయాలి

**గరిడేపల్లి, మే 19 (జనం సాక్షి):** కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో నేల ఆరోగ్య పరిరక్షణ ప్రకృతి వ్యవసాయంపై ఒక రోజు అవగాహణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేనేజ్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట రావు పాల్గొని సహజ, సేంద్రీయ వ్యవసాయం ద్వారా భూసారం అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు. ఈ జీవ ఉత్పత్తులు తక్కువ ఖర్చుతో రసాయనిక ఎరువులు మందులకు సమానంగా పనిచేస్తాయని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో లవకుమార్ కెవికె సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు ఎరువులు క్రిమిసంహారక మందులు అధిక మోతాదులో వాడటం వలన ఖర్చు పెరిగి ఆదాయం తగ్గిపోతున్నదని అన్నారు. కావున రైతులు సేంద్రియ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఖర్చు తగ్గి నేల ఆరోగ్యం పెంపొందుతుందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయంతో పండించే పంటకు అధిక ధర కూడా వస్తుందని తెలియజేశారు. కెవికెలో ప్రకృతి వ్యవసాయంపై చేస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరేష్ మేనేజ్ ఫ్యాకల్టీ మాట్లాడుతూ ప్రతి పంట వేసే ముందు మట్టి నమూనాను పరీక్షించి తరువాత వేసే పంటకు అవసరమైనంత మోతాదులోనే ఎరువులు వాడుకోవాలని తెలిపారు. తదుపరి చంద్రశేఖర్, మృతిక శాస్త్రవేత్త కెవికె కంప సాగర్ మాట్లాడుతూ మట్టి పరీక్ష చేసే విధానాన్ని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త కిరణ్



మాట్లాడుతూ సహజ వ్యవసాయం లో పాటించ వలసిన పద్ధతులు సేంద్రీయ జీవన ఎరువుల వాడకం లాభాల గురించి వివరించారు. సమగ్ర సస్యరక్షణ పద్ధతుల వల్ల పర్యావరణానికి మేలు కలగడమే కాకుండా రైతుల కు రసాయన ఎరువులు పురుగు మందులు వాడటం ను చాలా వరకు తగ్గించుకోవచ్చునని కిటక విభాగ శాస్త్రవేత్త ఆదర్శ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బేయర్ టెరిటరీ మేనేజర్ శ్రీ లక్ష్మీనారాయణ, శాస్త్రవేత్తలు కిరణ్, నరేష్,ఆదర్శ్, వివిధ గ్రామాలకు చెందిన 120 మంది అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

14

# సహజ వ్యవసాయంతోనే భూసార పరిరక్షణ

**గరిడేపల్లి, న్యూస్‌టుడే:** సహజ వ్యవసాయంతోనే భూసార పరిరక్షణ సాధ్యమవుతుందని మేనేజ్ అసిస్టెంట్ డైరెక్టర్ బి.వెంకటరావు అన్నారు. మేనేజ్ ఆర్థిక సహకారంతో నేల ఆరోగ్య రక్షణ, ప్రకృతి వ్యవసాయంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా భూసార అభివృద్ధి జరుగుతుందని, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే జీవ ఉత్పత్తులు ఉపయోగించాలని సూచించారు. నేలను రక్షించుకునే విధానం, సేంద్రియ ఎరువుల వాడకం, జీవ సంబంధ, వృక్ష సంబంధ కషాయాల వినియోగంపై అవగాహన కల్పించారు. కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.లవకుమార్, శాస్త్రవేత్తలు, నిపుణులు కె.నరేష్, ఎ.కిరణ్, డి.ఆదర్శ్, సీహెచ్.నరేష్, తదితరులు పాల్గొన్నారు.

Date : 20/05/2023 EditionName : TELANGANA( SURYAPET ) PageNo : 03